HICON SERIES

CLASS 5 TELUGU

# తెలుగు వెలుగు CLASS 5

## LESSON 5






CLICK HERE TO ACTIVATE

LESSON
PART 2

# 5 స్వచ్ఛ భారత్

విద్యాపురం,
తేది.............

ప్రియమైన స్నేహితురాలు నవ్యకు,

నేను ఇక్కడ క్షేమం. నీవు అక్కడ క్షేమమని తలుస్తున్నాను. నేను ఈ లేఖలో మా పాఠశాలలో జరిగిన 'స్వచ్ఛ భారత్' కార్యక్రమం గురించి నీకు వివరిస్తాను.

క్రిందటి శనివారం మధ్యాహ్నం 2:00 గంటల నుండి మా పాఠశాలలో "స్వచ్ఛభారత్" కార్యక్రమం జరిగింది. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటానికి, మన దేశం పరిశుభ్ర, ఆరోగ్య భారత్‌గా మారడానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా "స్వచ్ఛ భారత్" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క కుటుంబానికి మరుగుదొడ్లను నిర్మిస్తున్నారు, నదులను శుద్ధి చేస్తున్నారు. ఇది ఒక గొప్ప కార్యక్రమం.

ఈ కార్యక్రమాన్ని మా పాఠశాలలో కూడా నెలలో మూడో శనివారం నిర్వహించారు. ఆ రోజు మా గ్రామ సర్పంచ్ శ్రీమతి భవాని గారు పాఠశాలకు ముఖ్య అతిథిగా వచ్చారు. గ్రామంలో వీధులను పరిశుభ్రంగా ఉంచాలని, అందరికీ మరుగుదొడ్ల నిర్మాణానికి కావలసిన నిధులు అందిస్తానని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆ తర్వాత విద్యార్థులందరం మా పాఠశాల ఆవరణ మొత్తం శుభ్రం చేశాం. చెత్తా, చెదారాన్ని చెత్తకుండీల్లో వేశాం. సాయంత్రం 4 గంటలకు మా పాఠశాల విద్యార్థులం గ్రామవీధుల్లో ర్యాలీ నిర్వహించాం. "స్వచ్ఛభారత్" గురించి నినాదాలు చేశాం. మా ఉపాధ్యాయులు "స్వచ్ఛ భారత్" కార్యక్రమ ఉద్దేశ్యాలను గ్రామస్తులకు వివరించారు. పరిశుభ్రంగా ఉండటంవల్ల రోగాలు రావని, ఆరోగ్యవంతులుగా ఉంటారని చెప్పారు. మీ పాఠశాలలో జరిగిన "స్వచ్ఛ భారత్" కార్యక్రమం గురించి నాకు ఒక లేఖ రాయగలవు. మీ అమ్మా, నాన్నలకు నా నమస్కారాలు తెలుపు.

ఇట్లు ....
నీ స్నేహితురాలు,
వి. పావని.

చిరునామా:
కె. నవ్య
ఐదవ తరగతి,
సరస్వతీ విద్యానికేతన్,
రామాపురం (గ్రామం),
మిర్యాలగూడ (మండలం)
నల్గొండ (జిల్లా), తెలంగాణ (రాష్ట్రం).



# అభ్యాసం

## I. అర్థాలు

ప్రారంభించు = మొదలుపెట్టు

నిర్వహించు = జరుపు

శుద్ధి = శుభ్రం, పవిత్రం

నినాదాలు = అరుపులు, ధ్వనులు

## II. పదజాలం

**(అ) ఈ క్రింది మాటలను ఉపయోగించి సొంతవాక్యాలు రాయండి.**

1. స్వచ్ఛ భారత్ : ______________________
2. ప్రధానమంత్రి : ______________________
3. నిర్వహించు : ______________________
4. పరిశుభ్రం : ______________________
5. నినాదాలు : ______________________

**(ఆ) వచనాలు రాయండి.**

| ఏకవచనం | బహువచనం |
|---|---|
| కార్యక్రమం | ______________ |
| ______________ | కుటుంబాలు |
| వీధి | ______________ |
| ______________ | నిధులు |
| ______________ | రోగాలు |

**(ఇ) ఈ క్రింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.**

1. పరిశుభ్రం × __________
2. __________ × అనారోగ్యం
3. ముఖ్యం × __________

**(ఈ) ఈ క్రింది వాక్యాలలో గీత గీసిన పదాల స్థానంలో అదే అర్థాన్నిచ్చే మరో పదాన్ని చేర్చి వాక్యాన్ని తిరిగి రాయండి.**

ఉదా : నరేంద్ర మోడీగారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

నరేంద్రమోడీగారు ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు.

1. నెలలో మూడో శనివారం నిర్వహిస్తున్నారు.

జ. ____________________

2. నిర్మాణానికి కావలసిన నిధులను అందజేస్తాను.

జ. ____________________

3. కార్యక్రమం గురించి నాకు ఒక లేఖ రాయగలవు.

జ. ____________________

4. భవానిగారు పాఠశాలకు ముఖ్య అతిథిగా వచ్చారు.

జ. ____________________

5. నేను ఇక్కడ క్షేమం.

____________________

## III. ప్రశ్నావళి

**(అ) ఈ క్రింది ప్రశ్నలకు రెండు లేక మూడు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. ఈ లేఖను ఎవరు ఎవరికి రాశారు ? దేని గురించి రాశారు ?
2. "స్వచ్ఛ భారత్" కార్యక్రమాన్ని ఎవరు ప్రారంభించారు ? కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం ఏమిటి ?
3. సర్పంచ్‌గారు పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి ఏం మాట్లాడారు ?
4. "స్వచ్ఛ భారత్" కార్యక్రమం ద్వారా మీ గ్రామంలో లేదా పట్టణంలో జరిగిన మార్పుల గురించి రాయండి.

**(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు ఆరు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. "స్వచ్ఛ భారత్" కార్యక్రమం గురించి మీకేం అర్థమైందో గ్రహించి సొంతమాటల్లో రాయండి.
2. "స్వచ్ఛ భారత్" కార్యక్రమంపై నినాదాలు రాయండి.

## IV. వ్యాకరణం

**(అ) ఈ క్రింది వాక్యాలను చదవండి. అవి ఏ కాలంలో ఉన్నాయో రాయండి.**

1. వినీత పాట పాడింది. : ____________________
2. శంతన్ ఊరికి వెళతాడు. : ____________________
3. జోసఫ్ ఉద్యోగం చేస్తున్నాడు. : ____________________
4. సాహితి టి.వి. చూస్తున్నది. : ____________________
5. రంగారావు బహుమతి గెలుస్తాడు. : ____________________

**(ఆ) 2, 3 పాఠాలలోని సమాపక, అసమాపక క్రియాపదాలను గుర్తించి, రాయండి.**

| సమాపక క్రియలు | అసమాపక క్రియలు |
|---|---|
| | |
| | |
| | |
| | |

**(ఇ) ఈ క్రింది వాక్యాలలోని కర్త, కర్మ, క్రియలను గుర్తించండి**

| | కర్త | కర్మ | క్రియ |
|---|---|---|---|
| 1. రవి కలంతో రాస్తున్నాడు. | | | |
| 2. సుకన్య సంగీతం నేర్చుకుంటున్నది. | | | |
| 3. నన్నయ భారతం రచించాడు. | | | |
| 4. ప్రజలు అభివృద్ధిని కోరుతున్నారు. | | | |
| 5. కరీం వాహనాన్ని నడుపుతున్నాడు. | | | |

## V. ప్రాజెక్టు పని



వార్తాపత్రికల్లో లేదా మాసపత్రికల్లో వచ్చిన ఒక లేఖను సేకరించి చార్టుపై ప్రదర్శించండి.